ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాల ఆవిష్కరణ

రామగిరి, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లో, జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆర్‌డీఓ రవి, డీఈఓ భిక్షపతి తమ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ఎంజీయూలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొ॥ అల్వాల రవి జెండావిష్కరించారు. దాంతో పాటు ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

జిల్లా పోలీసు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్‌పీ శరత్‌చంద్ర పవార్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో..

మిర్యాలగూడ/దేవరకొండ/ కట్టంగూర్: మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ జెండా ఎగురవేశారు.

నకిరేకల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మిర్యాలగూడలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

దేవరకొండలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐబీ ఎస్‌సీ అజయ్‌కుమార్

రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

నకిరేకల్, సెప్టెంబర్ 17 : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. మంగళవారం నకిరేకల్‌లోని ఇందిరా గాంధీ సెంటర్‌లో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సచివాలయం, అమరజ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు 2023 జూలైలోనే కేసీఆర్ స్థలాన్ని ఎంపిక చేశారని గుర్తుచేశారు. ఆ ప్రాంతంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోక పోతే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, తరాల బలరాం, పార్టీ మండలాధ్యక్షులు నవీన్‌రావు, వెంకట్‌రెడ్డి, నాయకులు సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకన్న, దైద పరమేశ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాలిగౌరారం : చిత్తలూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు నథానియోల్, వెంకన్న


హాలియా : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ తల్లి విగ్రహం

మిర్యాలగూడ : తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక తెలంగాణ తల్లి అని, సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టి గౌరవించాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడం శోచనీయమని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆంగోతు లలితాహతీరాంనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, నాయకులు చిర్ర మల్లయ్యయాదవ్, కుందూరు వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, కట్టా మల్లేశ్‌గౌడ్, పునాటి లక్ష్మీనారాయణ, పెండ్యాల పద్మ, కోదాటి రమా, స్వర్ణలత పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై నిరసన

నల్లగొండ : అంబేద్కర్ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జీ కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మహిళా అధ్యక్షురాలు మాలే శరణ్యారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ తల్లి విగ్రహం అపురూప చిహ్నమన్నారు. అలాంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ప్రతిష్ఠించేందుకు నిర్ణయించగా.. దానికి బదులుగా తెలంగాణతో సంబంధంలేని రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్ మారగోని భవానీ గణేశ్, కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, పార్టీ కనగల్ మండలాధ్యక్షుడు ఐతగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్‌రెడ్డి, దొడ్డి రమేశ్, వనపర్తి జ్యోతి, నాగేశ్వర్‌రావు, బొజ్జ వెంకన్న, మాజీ ఎంపీటీసీ సందీప్‌రెడ్డి, గంజి రాజేందర్, పొనుగోటి జనార్దన్‌రావు, నారగోని నర్సింహ, సతీశ్, వజ్జ శ్రీనివాస్, షబ్బీర్, వీరమల్ల భాస్కర్, కంకణాల వెంకట్‌రెడ్డి, పెద్దులు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, అంబటి ప్రణీత్, బాలాజీ నాయక్, జగన్, నవీన్ పాల్గొన్నారు.

హాలియాలో క్షీరాభిషేకం

హాలియా : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, నాయకులు నల్లగొండ సుధాకర్, దోరేపల్లి వెంకన్న, సురభిరాంబాబు, పగడోజు సైదాచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

- డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నిడమనూరు, సెప్టెంబర్ 17 : వైద్య సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. 'వైద్య సిబ్బంది లేక రోగుల అవస్థలు' అనే శీర్షికన సోమవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మంగళవారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కొత్త పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పీహెచ్‌సీలో అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఉదయం 9 నుంచి 4 గంటల వరకు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో డెంగ్యూ తగ్గముఖం పట్టిందని, సాధారణ జ్వరాలు మాత్రమే ఉన్నాయని వివరించారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అర్హత లేకుండా వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందుతున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతావాణి, జిల్లా టీబీ నియంత్రణాధికారి కల్యాణచక్రవర్తి, డీడీఓ డాక్టర్ శంకర్, వైద్యాధికారి డాక్టర్ రఫీ, పీహెచ్‌ఎన్ రజిని, సిబ్బంది ఉన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

స్కూల్‌కు వాటర్‌ఫిల్టర్ బహూకరణ

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17 మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీహైస్కూల్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ రూ.35వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక రుణాలు పంపిణీ

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17: మండలంలోని పీఏసీఎస్ కేంద్రంలో రుణమాఫీ పొందిన రైతులకు సంఘం అధ్యక్షుడు బంటు శ్రీనివాస్ మంగళవారం స్వల్పకాలిక రుణాలు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పల్నాటి జానకిరెడ్డి, సిగపట్ల నాగయ్య, చిమట వెంకట్రామయ్య, గుగులోతు నాగరాజు, కార్యదర్శి లచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి కుక్కడం రైల్వేగేట్ మూసివేత

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 17: ఈ నెల 18,19,20 తేదీల్లో మండలంలోని కుక్కడం, పెద్దదేవులపల్లి గ్రామాల మధ్య ఉన్న ఎల్‌సీ 64 రైల్వే గేట్‌కు మరమ్మతు పనులు చేపడుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో ఈ మూడు రోజులు గేట్ మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పూసలపాడు మీదుగా వెళ్లే రైల్వే గేట్ ఎల్‌సీ 63 నుంచి వెళ్లాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత

చందంపేట, సెప్టెంబర్ 17 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన మన్నెం నిరంజన్ మృతి చెందాడు. ఎక్స్‌గ్రేషియా కోసం అతడి కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. మంగళవారం తాసీల్దార్ శ్రీనివాస్ బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందించారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

నాంపల్లి, సెప్టెంబర్ 17 : గ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శోభన్‌బాబు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మెళ్లవాయి గ్రామంలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న పల్సా లక్ష్మి, తోటపల్లి పూర్ణయ్య, తుమ్మలపల్లికి చెందిన వీరమళ్ల కృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ నిర్వహించి తాసీల్దార్ దేవ్‌సింగ్ ఎదుట బైండోవర్ చేశారు.

యరగండ్లపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

మర్రిగూడ,సెప్టెంబర్ 17 : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన యువకులు పులిమామిడి నర్సింహారెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి తమ సొంత నిధులు రూ.2.80 లక్షలతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం వాటిని ప్రారంభించారు. గ్రామస్తులు యువకులను అభినందించారు.

అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలి: ఎంపీడీఓ

తిప్పర్తి,సెప్టెంబరు 17 : ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలోని నోటీస్ బోర్డుపై వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

శాలిగౌరారం, సెప్టెంబర్ 17 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల విలువైన చెక్కులను మంగళవారం మండలంలోని తిరుమలరాయినిగూడెంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కర్రె సైదులు, వడ్లకొండ భిక్షం, కొండ నరేశ్, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చాడ కిషన్‌రెడ్డి

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17: మండలంలోని తుంగపాడు గ్రామ శివారులో ఉన్న దామరచర్ల బీసీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి తెలిపారు. ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థినులు స్పందన, కావ్య, అశ్విని, స్వరూప ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థినులతో పాటు , పీఈటీ శాంతిని అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉమాదేవి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించదమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులే: 9182777638

తెలంగాణ సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం లేదు

- మాజీ ఎంపీ హన్మంతరావు

శాలిగౌరారం, సెప్టెంబర్ 17 : దేశ స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో, హైదరాబాద్ విలీనంలో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదని, అటువంటి వారు కాంగ్రెస్‌కు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని రాజ్యసభ మాజీ సభ్యుడు హన్మంతరావు అన్నారు. మండలంలోని వల్లాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్మారక స్తూపానికి మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి, నకిరేకల్ ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశంతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్రబిందువుగా మల్లారెడ్డిగూడెం ఉండేదన్నారు. ఖాసీంరజ్వి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఈ గ్రామస్తులకే దక్కిందన్నారు. అమరుల కుటుంబాలను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోరనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర బుల్దానా ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మాజీ సర్పంచ్ ఇంతియాజ్‌అహ్మద్, మాదగోని రామలింగయ్య, చామల వెంకటరమణారెడ్డి, దండ అశోక్‌రెడ్డి, శానాల యుగేంధర్‌రెడ్డి, పెరుమాండ్ల నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎంపీ చామల, ఎమ్మెల్యేలు సామేల్, వేముల మాజీ ఎంపీ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, సెప్టెంబర్ 17 : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం హాలియాలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ బిడ్డ పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమా నరేందర్‌రెడ్డి, తాసీల్దార్ జయశ్రీ, డీటీ రఘు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పిల్లి చంద్రకళ, కాకునూరి నారాయణ, కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేశ్ యాదవ్, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేజీబీవీని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. భవన నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఏఈని ఆదేశించారు.


కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటమే అమరులకు నిజమైన నివాళి

- సీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 17: మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుకుల నిజమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభ మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెటిచారికి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, మహ్మద్ సలీం, పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, తుమ్మల పద్మ, కొండ అనూరాధ, సైదాచారి, బొల్లు రవీందర్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

అమరుల స్తూపాలకు నివాళి

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామంలో సాయుధ పోరాటంలో అమరులైన వారి స్తూపాలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, రవి నాయక్, గౌతంరెడ్డి, పాండు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో సాయుధ పోరాట యోధుడు చలమారెడ్డి సతీమణి శశిరేఖను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణ సన్మానించారు.

అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడల్లో ఫౌజియా ప్రతిభ

చండూరు, సెప్టెంబర్ 17 : న్యూఢిల్లీలో ఈ నెల 14,15 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ పోయిల్ ఉమెన్స్ సాటిలైట్ టోర్నమెంటులో మండలంలోని బంగారిగడ్డకు చెందిన ఫౌజియా పాల్గొని ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ కనబర్చి 24వ స్థానంలో నిలిచింది. హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో విద్యనభ్యసించిన ఫౌజియా ప్రస్తుతం వరంగల్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించేందుకు తనను ప్రోత్సహించిన ట్రైనీ కానిస్టేబుల్ ఇంజారపు పూజకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం వద్దు

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 17: పరిసరాల పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్‌డీఓ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. తొలుత గ్రామంలోని జడ్పీహైస్కూల్‌లో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈజీఎస్, పాం పాండ్ పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంటక్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఏటీఎం వినోద, ఏపీఓ స్ఫూర్తి పాల్గొన్నారు.

మేళ్లదుప్పలపల్లిలో మొక్క నాటుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

తిప్పర్తి : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఎంఏపీ జానయ్య, హెచ్‌ఎం నర్సింహనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ యజ్ఞం

రామగిరి, సెప్టెంబర్ 17: విశ్వకర్మ యజ్ఞం నిర్వాహక కమిటీ అధ్యక్షుడు గుంటోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం లో మంగళవారం మద్విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ వివిధ సం ఘాల నాయకకులు అబ్బోజు మదనాచారి, నామోజు లింగాచారి, రథం మురళీధరాచారి, పోలోజు శివకుమార్, పెరికేటి వెంకటాచారి, చొల్లెటి రమేశ్, కూరెళ్ల వెంకటేశ్వర్లు, రమణాచారి పాల్గొన్నారు.

హాలియా: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌